జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 7 | జనవరి | 2026 • పేజీలు : 6



## అసెంబ్లీలో జారె ఆదినారాయణ కీలక డిమాండ్లు

**విద్య కోసం గళమెత్తిన అశ్వారావుపేట ఎమ్మెల్యే నియోజకవర్గానికి మరిన్ని జూనియర్ కళాశాలలు, నూతన అంగన్వాడీ భవనాలు అవసరం**




**దమ్మపేట, జనవరి 06, (ప్రజాజ్యోతి):** గ్రామీణ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచాలంటే విద్య, మహిళా–శిశు సంక్షేమ రంగాల్లో తక్షణ చర్యలు అవసరమని అశ్వారావుపేట ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ రాష్ట్ర అసెంబ్లీలో గట్టిగా డిమాండ్ చేశారు. విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖలకు సంబంధించిన అంశాలపై జరిగిన చర్చల్లో పాల్గొన్న ఆయన, నియోజకవర్గంలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను సభ దృష్టికి తీసుకువచ్చారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల సంఖ్య తక్కువగా ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ చదువుల కోసం

మిగతా 2 లో...




2 లో..

## సింగరేణి భవన్‌లో... బిల్స్ స్కాం..!?

- ఏడేళ్లుగా ఒకే అధికారి కనుసన్నల్లో భవన్ వ్యవహారాలు..?
- అడ్మినిస్ట్రేషన్ ముసుగులో బిల్లులు, వాహనాల మానిప్యులేషన్..!
- బిల్లుల ఆమోదం నుంచి వాహనాల వినియోగం వరకు అన్ని లోసగులే...
- అధికారులు బహిరంగంగా మౌనం... అంతర్గతంగా బిల్స్ స్కాం చర్చ.
- అధిక పరిచయాలతో భవన్ లో పెరిగిన ఆధిపత్యం.
- డాక్యుమెంట్లతోనే నిజం బయటపడాలన్న డిమాండ్..
- భవన్ అడ్డాగా 'భాస్కరు'ని భాగోతం పై ప్రత్యేక కథనాలు..

సింగరేణి భవన్ కేంద్రంగా భారీ బిల్స్ స్కాం నడుస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వస్తోంది. ఇక్కడ అడ్మినిస్ట్రేషన్ పేరిట మేనేజర్ విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా మారినట్టు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడేళ్లుగా ఒకే చోట కొనసాగుతున్న ఈ అధికారి విధుల పరిధిని దాటి, బిల్లుల మానిప్యులేషన్ నుంచి ట్రాన్స్‌పోర్ట్ వాహనాల దందా వరకు అన్నింటినీ ఒకే లైన్ లో నడిపిస్తున్నాడన్నదే ప్రధాన ఆరోపణ. ఈ అంశంపై బహిరంగంగా ఎవరూ మాట్లాడకపోయినా, అంతర్గతంగా మాత్రం సంస్థలోని ప్రతి స్థాయి అధికారి ఇదే విషయంపై బలంగా చర్చించుకుంటున్నారని సమాచారం. దీంతో ఈ అంశం ఇప్పుడు సింగరేణి భవన్ నుంచి కార్పొరేట్ కార్యాలయం దాకా.. అన్ని అనైతిక పనులు చేసి కూడా 'నిమ్మ'కు నిరెత్తన్నట్టు వ్యవహరిస్తున్న 'భాస్కరు'ని టాపిక్ గా మారింది.

• సింగరేణి ప్రతినిధి, ప్రజాజ్యోతి

• మున్సిపల్ స్థలాలలో అక్రమ నిర్మాణాలా? • ఆమ్ బజారులో షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్ యాజమానుల యదేచ్ఛగా ఆక్రమణలు? • రహదారులు ఇరుకు.. పైగా ఆక్రమణలు! • డ్రైనేజీలపైనే వ్యాపారాల కొనసాగింపు? • ఫిర్యాదులు అందినప్పటికీ అధికారులు మౌనమా? • మున్సిపాలిటి పలు వార్డులలో ఇదే తంతు! • నోటీసులు ఇచ్చి కూల్చివేస్తాం: కమిషనర్




• ఇల్లెందు, ప్రజాజ్యోతి

## భూ ఆక్రమణలతో... ఆం 'బేజార్'

ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని ఆక్రమాలకు గురి చేస్తుంటే ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కాలయాపన చేస్తూ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం ఇల్లందు మున్సిపాలిటీ పరిధి లోని ఆమ్ బజార్ లో నూతనంగా నిర్మాణాలు, అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఇతర ప్రాంతాలలో సైతం స్థలాలను ఆక్రమించి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్తే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొనడం గమనార్హం.

2 లో...

## గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు ఐటీడీఏ అండ

- 25 మంది విద్యార్థులకు ల్యాప్ టాప్ ల పంపిణీ
- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**భద్రాచలం, జనవరి 6, ప్రజా జ్యోతి:** జీవితంలో స్థిరపడాలంటే చదువు అత్యంత కీలకమని, నిర్లక్ష్యం చేయకుండా విద్యను అభ్యసిస్తేనే భవిష్యత్తు వెలుగొందుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.మంగళవారం భద్రాచలం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఐటీసీ వారి సౌజన్యంతో

మిగతా 2 లో...

## ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 6, ప్రజా జ్యోతి:** మున్సిపాలిటీ ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు, లిఖితపూర్వకంగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కోరారు. మంగళవారం ఐ డి ఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 01-10-2025 నాటికి ఓటరుగా నమోదు అయిన ప్రతి వ్యక్తిని ఎపిక్ కార్డులో పేర్కొన్న చిరునామా ఆధారంగా ఆయా డివిజన్ లకు సంబంధించిన ఓటరు జాబితాలో చేర్చడం జరిగిందని తెలిపారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఈ నెల 9వ తేదీ వరకు స్వీకరించే అభ్యంతరాలను పూర్తిగా పరిశీలించి, పరిష్కరించిన అనంతరం 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలోని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు అశ్వరావుపేట, ఇల్లందు మున్సిపాలిటీల

మిగతా 2 లో...

## అభ్యంతరాలను లిఖితపూర్వకంగా సమర్పించాలి

(మొదటి పేజీ తరువాయి...)

పరిధిలోని మొత్తం 106 వార్డులకు గాను 1,85,750 మంది ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటరు జాబితాను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో పేరు, చిరునామా, వార్డు, ఇతర వివరాల్లో ఏవైనా పొరపాట్లు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులకు వేర్వేరు వార్డుల్లో ఓట్లు నమోదై ఉండటంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు వార్డుల్లో నమోదు అయి ఉంటే, సంబంధిత దరఖాస్తుల ఆధారంగా వాటిని సరిచేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్, అశ్వరావుపేట మున్సిపల్ కమిషనర్ నాగరాజు, సిపిఎం తులసీరామ్, బిజెపి నోముల రమేష్, సిపిఐ శ్రీనివాస్, జే ఎస్ పి సందీప్, ఐ ఎన్ సి లక్ష్మణ్ అగర్వాల్, టిడిపి కళ్యాణ లక్ష్మీపతి, బీఎస్పీ శంకరయ్య, ఏ ఏ పి రమేష్ తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల ఉన్నత చదువులకు ఐటీడీఏ అండ

(మొదటి పేజీ తరువాయి...)

గురుకుల పాఠశాలల్లో చదివి ఐఐటి, ఎన్ ఐటి, ఇతర ప్రొఫెషనల్ కోర్సులు ఇతర రాష్ట్రాల్లో అభ్యసిస్తున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేశారు. మొత్తం 25 మంది విద్యార్థులకు రూ.25 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ల్యాప్ టాప్ లను అందజేశారు.ఈ సందర్భంగా బి. రాహుల్ మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో చదివిన గిరిజన పేద విద్యార్థులు ఐఐటి, ఎన్ ఐటి, డాక్టర్ వంటి ప్రతిష్ఠాత్మక కోర్సుల్లో సీట్లు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలలకు మంచి పేరు తీసుకురావడం గర్వకారణమన్నారు. ఉన్నత చదువుల కోసం ల్యాప్ టాప్ అనివార్యమైన నేపథ్యంలో ప్రతిభావంతులైన నిరుపేద గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ ద్వారా అవసరమైన సహాయం అందించడం ఆనందంగా ఉందన్నారు.విద్యార్థుల చదువే వారి భవిష్యత్తుకు పునాది అని, కష్టపడి చదివితే ఉన్నత స్థాయిలను చేరుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా దమ్మపేట మండలం రెడ్మలపాడు గ్రామానికి చెందిన శ్రీవిద్యకు ఎల్ ఎల్ బీ కోర్సు కోసం రూ.30 వేల విలువైన చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సీవో గురుకులం ప్రిన్సిపాల్ అరుణకుమారి, ఐటీసీ డీఎం చంగల్ రావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో జారె ఆదినారాయణ కీలక డిమాండ్లు

(మొదటి పేజీ తరువాయి...)

దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని ఎమ్మెల్యే వివరించారు. రవాణా సదుపాయాల లేమి, అదనపు ఖర్చులు, భద్రతా సమస్యల కారణంగా అనేక మంది విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు, చదువును మధ్యలోనే మానేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని అధిగమించేందుకు ప్రతి మండలంలో అవసరాన్ని బట్టి కొత్త ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ డిమాండ్ చేశారు. దీనివల్ల నాణ్యమైన విద్య తక్కువ ఖర్చుతో అందుబాటులోకి వచ్చి డ్రాప్ ఔట్ రేటు గణనీయంగా తగ్గుతుందని స్పష్టం చేశారు. గ్రామీణ విద్యను బలోపేతం చేయడమే రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాదిగా మారుతుందని అన్నారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖపై జరిగిన చర్చలో మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలు సరైన భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన పోషకాహారం, ప్రాథమిక సంరక్షణ మెరుగ్గా అందాలంటే ప్రతి గ్రామంలో సౌకర్యవంతమైన నూతన అంగన్వాడీ భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం అద్దె భవనాలు, శిథిలావస్థలో ఉన్న కేంద్రాల వల్ల సేవల నాణ్యతపై ప్రతికూల ప్రభావం పడుతోందని వివరించారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మండల కేంద్రాల్లో ప్రత్యేకంగా ప్రాజెక్ట్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. దీనివల్ల పర్యవేక్షణ మెరుగుపడి, సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు అందుతాయని తెలిపారు.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన ఈ డిమాండ్లకు అసెంబ్లీలో పలువురు సభ్యులు మద్దతు తెలపగా, సంబంధిత శాఖల మంత్రులు కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నియోజకవర్గంలో విద్యా, మహిళా–శిశు సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధికి త్వరలోనే తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.గ్రామీణ విద్యార్థులు, మహిళలు, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే చేసిన ఈ ప్రయత్నం అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధికి దిశానిర్దేశకంగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సింగరేణి భవన్ లో బిల్స్ స్కాం..!?

**సింగరేణి ప్రతినిధి, జనవరి 6, ప్రజాజ్యోతి:** సింగరేణి భవన్ కేంద్రంగా భారీ బిల్స్ స్కాం నడుస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వస్తోంది. ఇక్కడ అడ్మినిస్ట్రేషన్ పేరిట మేనేజర్ విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా మారినట్టు తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత ఏడేళ్లుగా ఒకే చోట కొనసాగుతున్న ఈ అధికారి విధుల పరిధిని దాటి, బిల్లుల మానిప్యులేషన్ నుంచి ట్రాన్స్పోర్ట్ వాహనాల దందా వరకు అన్నింటినీ ఒకే లైన్ లో నడిపిస్తున్నాడన్నదే ప్రధాన ఆరోపణ. ఈ అంశంపై బహిరంగంగా ఎవరూ మాట్లాడకపోయినా, అంతర్గతంగా మాత్రం సంస్థలోని ప్రతి స్థాయి అధికారి ఇదే విషయంపై బలంగా చర్చించుకుంటున్నారని సమాచారం.దీంతో ఈ అంశం ఇప్పుడు సింగరేణి భవన్ నుంచి కార్పొరేట్ కార్యాలయం దాకా.. అన్ని అనైతిక పనులు చేసి కూడా 'నిమ్మ'కు నిరెత్తన్నట్టు వ్యవహరిస్తున్న 'భాస్కరు'ని టాపిక్ గా మారింది. దీంతో ఈ అధికారి పాత్రపై ఉద్యోగ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ అధికారి గతంలో సింగరేణి భవన్ కు సంబంధించిన ఢిల్లీ కార్యాలయంలో పనిచేసిన వ్యక్తిగా సమాచారం. ఆ సమయంలో ఉన్నత స్థాయి అధికారులతో ఏర్పడిన పరిచయాలను ఆయుధంగా మార్చుకుని, భవన్ లో జరిగే ప్రతి పనికీ తానే "మార్గదర్శి"గా వ్యవహరిస్తున్నట్టు లోపలి వర్గాలు చెబుతున్నాయి. ఇక్కడ ఏ అవకతవక పని జరగాలన్నా తన చేతుల మీదుగానే వెళ్లాలన్న వాతావరణాన్ని ఆయన సృష్టించినట్టు సమాచారం. దీని ఫలితంగా భవన్ కు సంబంధించిన కార్యక్రమాలు, నిర్వహణ ఖర్చులు, ఇతర సేవల పేరిట విపరీతమైన బిల్లులు సృష్టించి, ఆమోదం పేరుతో ముందుకు నెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి. అన్ని బిల్లులూ ఒకే మార్గంలో క్లియర్ అవుతున్నాయని, ఈ ప్రక్రియలో కోట్ల రూపాయలు అక్రమంగా ప్రవహించినట్టు సహచరులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా ట్రాన్స్పోర్ట్ వాహనాల వ్యవహారం మరో కీలక అంశంగా మారింది. ఎంతమంది వాహనాలు, ఎవరి వాహనాలు అన్న లెక్కలేమీ లేకుండా బిల్లులు అప్ లోడ్ అవుతున్నాయని ఆరోపణ కూడా ఉంది. ఇతని బినామీల పేరిట సంస్థలో అద్దె వాహనాలు, నచ్చినట్టుగా వాటి బిల్లుల పెంపుదల, కార్యాలయ పనులకు సంబంధం లేకుండా ఇతర అవసరాలకు వినియోగం, ఇంధన దుర్వినియోగం—ఇవన్నీ అతని చేతిలో సర్వసాధారణంగా మారినట్టు ఉద్యోగ వర్గాలు చెబుతున్నాయి. ఇంకో నిబ్బర పోయే విషయం ఏంటంటే.. కొన్ని పనులు వీవీఐపీ ఆదేశాలంటూ యాజమాన్యాన్ని ఏమార్చి, నేరుగా నోట్ పెట్టించి సంతకాలు తీసుకోవడం రోజువారి దినచర్యగా మారిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. వాహనాల వినియోగం, ఇంధన ఖర్చులు, నిర్వహణ బిల్లులన్నీ ఒకే వ్యక్తి కనుసన్నల్లోనే జరిగాయని అంటున్నారు. ఈ అంశాలపై ప్రశ్నిస్తే, "ఉన్నతాధికారి చెప్పాడు, అందుకే చేశాను" అంటూ బాధ్యతను పైకి నెట్టేస్తూ తప్పించుకునే ప్రయత్నమే కొనసాగుతోందని సమాచారం. అయితే వాస్తవంగా ప్రతి అనైతిక కీలక నిర్ణయంలోనూ ఈ అధికారే మూల సూత్రధారిగా వ్యవహరిస్తున్నాడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా సంస్థలోని ఓ స్థాయి కార్మిక సంఘాల నేతలు, అధికారులు, సీఎంవోయికి సంబంధించిన కొంత మంది నేతలు, రాజకీయ నాయకులతో కూడా అతనికి బలమైన పరిచయాలు ఉన్నట్టు తెలుస్తోంది. అదే తనకు రక్షణ కవచంగా మారిందని, అందుకే ఇన్ని ఆరోపణలు ఉన్నా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు లేకుండా వ్యవహారం నడుస్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే ఇలాంటి ఉద్యోగి వల్ల ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్లో ఇలాంటి బిల్స్ స్కాం ఆరోపణలు సంస్థ ప్రతిష్టకే మచ్చగా మారుతున్నాయి. అసలు ఒక్కో పార్లమెంటరీ సమావేశం పేరిట కోట్ల రూపాయల బిల్లులు పెట్టడం, బినామీ పేర్లతో అద్దె వాహనాల దందా, అత్యున్నత అధికారుల పేర్లు చెప్పుకుంటూ సాగుతున్న పైరవీ భాగోతం, భవన్ లో జరిగే ప్రతి పని, మీటింగ్, అంశంలో చేతివాటం చూపిస్తూ కుదుర్చిన లెక్కల చిట్టాలు——ఇవన్నీ ఎవ్వరూ ఊహించనివని సహచరులు అంటున్నారు.దీంతో ఇవన్నీ సాధారణ విషయాలుగా తీసుకునే స్థితి కాదని ఉద్యోగ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. అసలు అతను ఉద్యోగ రిత్య పొందిన ప్రమోషన్ నుండి సంస్థ ఖజానా నుండి అక్రమంగా కొల్ల గొట్టిన చర్యల వరకు అన్ని అనైతిక మార్గాలే అని బలంగా విశ్వసిస్తున్నారు. ఇంతటి ఘనకార్యాలు చేస్తూ కూడా 'నిమ్మ'కు నిరెత్తన్నట్టు అందరిని ఎమారుస్తున్న 'భాస్కరు'ని భాగోతం మొత్తం బయటకు తీసుకురావాలంటే, మాటలతో కాదు.. డాక్యుమెంట్లతోనే సాధ్యమని స్పష్టమవుతోంది. అందుకే భవన్ లో బిల్లులు, ట్రాన్స్పోర్ట్ వాహనాల వినియోగం, ఆమోదాలపై ఆర్టిఐ (రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్) ద్వారా పూర్తి సమాచారం వెలికితీయాల్సిన అవసరం ఉందన్న డిమాండ్ బలపడుతోంది.



# భూ ఆక్రమణలతో ఆం' బేజార్ '

**ఇల్లెందు, జనవరి 6, ప్రజాజ్యోతి:** ప్రభుత్వానికి చెందిన స్థలాన్ని ఆక్రమాలకు గురి చేస్తుంటే ఆగమేఘాల మీద చర్యలు తీసుకోవాల్సిన అధికారులు కాలయాపన చేస్తూ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని చెప్పడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.గత కొన్ని నెలల క్రితం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని ఆమ్ బజార్ లో నూతనంగా నిర్మాణాలు, అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో ఇతర ప్రాంతాలలో సైతం స్థలాలను ఆక్రమించి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపల్ స్థలంలో అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు అధికారుల దృష్టికి తీసుకెళ్తే శాఖ పరంగా చర్యలు తీసుకుంటామని పేర్కొనడం గమనార్హం. ఎలాంటి అక్రమ నిర్మాణాల విషయంలో సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోకపోవడం వల్ల వ్యాపారులతోపాటు, ఇంటి నిర్మాణాలు చేపట్టే యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు లేకపోలేదు. ఇలా మున్సిపల్ స్థలాలను తలఇంత ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేపడితే మున్ముందు వాహనాల మాట దేవుడేరుగు.. ప్రజలు నడిచేందుకు కూడా స్థలం కనిపించదనేది వాస్తవం. ఇల్లందులో ప్రధాన వ్యాపార ప్రాంతమైన ఆమ్ బజార్ లో మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయని కండ్లకు కనిపిస్తుంది. 120 ఏళ్లకు పైగా చరిత్ర గల ఇల్లెందు ఆంబజార్ లో సుమారుగా 75 శాతం పైగా వ్యాపారం ఈ ఏరియాలోనే కొనసాగుతుంది. 100 ఏళ్లయిన అభివృద్ధికి నోచుకోని ఆమ్ బజార్ ప్రాంతం గత ప్రభుత్వ పాలనలో రహదారికి మోక్షం వచ్చిందనుకునే లోపే యథా రాజా.. తథా ప్రజా గా మారిందనే చెప్పొచ్చు. రహదారి విస్తరణతో ఆమ్ బజార్ ప్రాంతం విశాలంగా మారుతుందని భావించిన ప్రజల ఆశలు అడియాశలయ్యాయని ప్రజలు పేర్కొంటున్నారు. నిత్యం వేలాదిమంది ప్రజలు వందలాది వాహనాలతో ఈ ప్రాంతంలో వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరాజిల్లుతుందనేది వాస్తవం. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికి ఆమ్ బజార్ ప్రాంతం ప్రధాన రహదారితో పాటు విలువైన డ్రైనేజీల స్థలాలను వ్యాపారులు ఇష్టానుసారంగా ఆక్రమించుకుంటున్నారని సమాచారం. అసలే ఇరుకుగా ఉండే రహదారి డ్రైనేజీ స్థలాలపైనే పలువురు ఇష్టానుసారంగా తమకు అనుగుణంగా వ్యాపార సముదాయాలను ఏర్పాటు చేసుకుంటున్నారని కండ్లకు కనిపిస్తుంది. మరి కొంతమంది ఏకంగా డ్రైనేజీలపైనే దుకాణాలను ఏర్పాటు చేసుకుంటూ తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని ప్రజలు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో ఆమ్ బజార్ శివాలయం ప్రాంతాలలో బహుళ అంతస్తులను వ్యాపార సముదాయాలను ఫంక్షన్ హాల్స్ నిర్మించడం జరిగింది. ఇల్లందు అభివృద్ధికి వ్యాపార పరంగా దోహదపడుతున్నప్పటికీ వ్యాపారస్తులు ఎవరు ప్రశ్నించారని ఉద్దేశంతో యదేచ్ఛగా రహదారుల పైకి ర్యాంపులు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, వివిధ వార్డులలో సైతం రోడ్లపైకి నిర్మాణాలు, ర్యాంపులు దర్జాగా కట్టడాలు కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఇలా ఏర్పాటు చేయడం వల్ల నిత్యం కొద్దిపాటి ప్రధాన రహదారితో కిక్కిరిసిపోతున్న ఈ ప్రాంతం ఈ నూతన ర్యాంపులు, ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ మరింత ఇబ్బంది అవ్వడంతో పాటుగా ట్రాన్స్ఫార్మర్ వల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది నిత్యం ఈ ఆక్రమణల పర్వం కళ్ళారా చూస్తున్నప్పటికీ తమకేమీ పట్టనట్లుగా ఫిర్యాదులు అందితే చూస్తాం.. చేస్తాం అంటూ దాటవేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలానే కొనసాగితే ఒకరిని చూసి మరొకరు ఆక్రమణల పర్వం కొనసాగిస్తారంటూ పట్టణ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే తమకు ఫిర్యాదులు అందలేదంటూ మున్సిపాలిటీ స్థలాలను కాపాడాల్సిన అధికారులు పేర్కొంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. కళ్లెదుటే మున్సిపల్ స్థలాలు ఆక్రమణకు గురవుతున్న క్రమంలో స్పందించి చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు సంబంధిత శాఖ సిబ్బంది చోద్యం చూస్తూ ఉండడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నయంటూ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు.

**నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం: శ్రీకాంత్ మున్సిపల్ కమిషనర్, ఇల్లందు.**

ఇల్లెందు వ్యాపార సముదాయమైన పలువురు స్థలాలను ఆక్రమించుకున్నట్లు మా దృష్టికి వచ్చింది. వెంటనే టౌన్ ప్లానింగ్ సిబ్బందిని పంపించి హెచ్చరించాం. యజమానులు స్పందించి ఆక్రమణలను తొలగించని పక్షంలో నోటీసులు ఇచ్చి మున్సిపాలిటీ తొలగిస్తుంది. ఆక్రమణల విషయంలో ఎవరిని ఉపేక్షించేది లేదు. శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటివి మరల పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

- డాక్టర్ ప్రియాంక
- వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌కు శాలువాలతో సన్మానం



**అన్నపురెడ్డిపల్లి, జనవరి 6, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల పెద్దిరెడ్డిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామ సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్‌లను శాలువాలతో సన్మానించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు చేస్తున్న సేవలను గుర్తించి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఆరోగ్య కేంద్రం పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి గ్రామ పురోగతికి కీలకమని తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారం తప్పనిసరిగా అవసరమని అన్నారు.గ్రామంలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఆరోగ్య కేంద్రానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనలో సహకరించాలని కోరారు.వైద్య సిబ్బంది, గ్రామ పాలకులు సమన్వయంతో పని చేస్తే ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు.గ్రామ ప్రజలు ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సర్పంచ్ నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్ర అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు.గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. గ్రామ సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ



**బూర్గంపహాడ్,జనవరి6 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండలంలోని టీజీఆర్ఎస్జెసి పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థిని పొన్నం అనూష ఉన్నత విద్యను అభ్యసించి సాఫ్ట్ వేర్ గా కెనడాలో స్థిరపడింది.తాను చదువుకున్న విద్యాలయాన్ని మర్చిపోకుండా కృతజ్ఞతలు చూపిస్తూ ఆ పాఠశాలకు మంగళవారం రెండు కంప్యూటర్లను బహుకరించారు.ఇందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులు పొన్నం ప్రసాద్,విజయ, స్టెల్లారాణి లకు పాఠశాల ప్రిన్సిపాల్ జి.హరిత ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి

- రావుల వెంకట్ రెడ్డి





**భద్రాచలం, జనవరి 6,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడిగా పోటీ చేస్తున్న రావుల వెంకట్ రెడ్డి న్యాయవాదులను కోరారు.భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం, కార్యదర్శి పి. శ్రీనివాసాచారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రావుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతూ, వారి సమస్యలకు పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపారు.ప్రతి న్యాయవాది పేరు నమోదు సమయంలోనే హెల్త్ కార్డు జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించిన ఆయన, వారికి ఉపకార వేతనాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ ప్రతి న్యాయవాదికి హక్కు అని స్పష్టం చేసిన ఆయన, అర్హులైన ప్రతి న్యాయవాదికి సంక్షేమ పథకాలు అందేలా కట్టుబడి పని చేస్తానన్నారు. అలాగే అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయడంతో పాటు అవసరమైన సవరణలు జరిగేలా బార్ కౌన్సిల్, ప్రభుత్వంతో సమన్వయం చేస్తానని తెలిపారు.న్యాయవాదుల భద్రత, గౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ప్రతి వేదికపై తన గళాన్ని వినిపిస్తానని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాసన్, భద్రాచలం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు టి. చైతన్య, కె. విద్యాసాగర్, మస్తాన్, కొలిచలం నవీన్, సాధనపల్లి సతీష్, కాపుల ప్రకాష్, అంబేద్కర్, సాయి వంశీ, తరుణి, శారద రెడ్డి, అరుణశ్రీ, అంజలి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.సభ ముగింపు సందర్భంగా తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని కోరిన రావుల వెంకట్ రెడ్డిని భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

# సర్పంచ్,ఉప సర్పంచ్‌లకు ఘన సన్మానం

- బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సాతి భవాని జాతర పోస్టర్ ఆవిష్కరణ



**పాల్వంచ(టౌన్),జనవరి 06(ప్రజా జ్యోతి ):** జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లకు బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జరిగింది.ఈ కార్యక్రమం లో జేఏసీ చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్,వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అలాగే సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్,ఏజెన్సీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ లాల్ సింగ్ నాయక్,ఎన్నారై తేజావత్ జానకిరామ్ నాయక్,సేవాలాల్ సేన ఉద్యోగ రాష్ట్ర అధ్యక్షులు బాబూలా నాయక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ చౌహాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు,కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నునవత్ కేసులాల్ నాయక్,తదితరులు పాల్గొని సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లను సత్కరించారు.కార్యక్రమానికి ముందు గణేష్ మహారాజ్,రాములు నాయక్, మంజుల బట్టు,రుక్మిణి, ఘంషీభాయి,నాగేశ్వరావు, జానకి,ఆమని, జ్యోతి కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా రానున్న సాతి భవాని (తుల్జా భవాని ) జాతర ప్రచారార్థం పోస్టర్‌ను ఆవిష్కరించారు.జాతర ప్రచారం కోసం 10 వేల పోస్టర్లను ముద్రించి పంపిణీ చేసినట్లు యామిని హాస్పిటల్ వైద్యులు నరసింహ జీవన్ కుమార్, యామిని దంపతులు తెలిపారు.ఈ పోస్టర్ వితరణ కార్యక్రమాన్ని సభాధ్యక్షులు రమేష్ రాథోడ్ ప్రారంభించారు.సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లకు ఒకే వేదికపై సన్మానం చేయడం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.మూడు వేలకుపైగా తండాలు, గూడాలను గ్రామపంచాయతీలుగా సాధించుకున్న సందర్భంలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమన్నారు.డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ,బంజారా సమాజంపై కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించబోమని హెచ్చరించారు. త్వరలో ఇల్లందు క్రాస్‌రోడ్‌లో భారీ ఎత్తున సాతి భవాని జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ, ములకలపల్లి,గుండాల, సుజాతనగర్,జూలూరుపాడు, చంద్రుగొండ,అశ్వరావుపేట, చుంచుపల్లి,అన్నపురెడ్డిపల్లి, ఇల్లందు,టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి,బూర్గంపాడు తదితర మండలాల నుంచి సుమారు 90 మంది సర్పంచ్‌లు,ఉప సర్పంచ్‌లు,వార్డు సభ్యులు దంపతులుగా పాల్గొన్నారు. అలాగే లాల్ సింగ్ నాయక్,కాన్సిరాం,కేశవ్,బానోత్ రవి, నునావత్ రవి,గుగులోత్ భద్రు నాయక్,ఇస్లావత్ రాందాస్, మోహన్ రాథోడ్,నునావత్ కేసులాల్,బానోత్ రవికుమార్,బంజారా భవన్ బాలు నాయక్,చందు నాయక్,గిరిబాబు, మోహన్,రమేష్,హన్మంతు, జయరాం,రాందాస్,మాలోత్ శివ,వినోద్,భరత్,గుగులోత్ చందర్,గోబిరియా,మాలోత్ రామనాథమ్,కుమార్,పరమేష్ పాల్గొన్నారు.



# వనవాసికి గ్రైండర్ వితరణ



**చర్ల, జనవరి 6: ( ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో మంగళవారం చర్ల అటవీ రేంజ్ కార్యాలయంలో సెక్షన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఇందుర్తి రాజేష్ సోదరుడు అమెరికాలో సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న ఇందుర్తి రాహుల్ – సుధారాణి దంపతులు వనవాసీ కొమరం భీం విద్యార్ది నిలయంకు రూ. 10 విలువ చేసే గ్రైండర్, గోడ గడియారాలతో పాటు విద్యార్దులకు ఒకపూట బోజనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా విద్యార్ది నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిదిగా హాజరయిన బివిఎస్ఎల్ విద్యార్దులను ఉద్దేసించి మాట్లాడుతూ దేశ వ్యాపితంగా విద్యార్దుల కొరకు అనేక పాఠశాలలు, వసతిగృహాలు ఉన్నా వాటికి బిన్నంగా వనవాసీ ఆద్వర్యంలో నిర్వహించే విద్యార్ది నిలయాలు ఉంటాయని మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన నిరుపేద విద్యార్దులకు నైతిక విలువలతో కూడిన విద్య అందచేసి వారిని సమాజానికి ఉపయోగపడే యువకులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు . ఇందుకుగాను దేశ వ్యాపితంగా సంస్ద ఆద్వర్యంలో 254 విద్యార్ది నిలయాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దాతల సహకారంతోనే సంస్ద నడుస్తోందని,ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం తీసుకోదని స్పష్టం చేసారు. వసతిగృహ నిర్వహణలో కమిటీ సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. వారు తమ శక్తి సామర్ద్యాలను ఉపయోగించి దాతల నుండి విద్యార్ది నిలయంకు ఉపయోగపడే వస్తువులను సేకరించడం ప్రశంసనీయమని అన్నారు. వృత్తిరీత్యా అమెరికాలో స్దిరపడినా మాతృదేశంపై మమకారంతో పేద విద్యార్దుల చదువులకు సహకరిస్తున్న ఎన్ ఆర్ ఐ దంపతులు రాహుల్ – సుధారాణి లు అభినందనీయులని ప్రశంసించారు. ఇటువంటి సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్దుల చదువులకు, అభ్యున్నతికి సహకరించడం ఆదర్శనీయమని కొనియాడారు. కొమరం భీం విద్యార్థులు చదువులతో పాటు ఆటలు, దేశ భక్తిగీతాలు, భక్తి పాటలలో రాణిస్తూ సంస్ద ఖ్యాతిని మరింత ఇనుమడింప చేస్తున్నారన్నారు. ఇక్కడి విద్యార్థులు విలువిద్యలో జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో పాల్గొన్నారని, ఇటీవల హైదరాబాదులో జరిగిన వివిద క్రీడా పోటీలలో ప్రదమ స్దానంలో నిలిచారని తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ అదికారి రాజేష్ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కొరకు పాటుపడుతున్న సంస్దలోని విద్యార్దులకు వితరణ అందచేయడం గర్వకారణంగా ఉందన్నారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని ఉన్నత స్దితికి చేరుకోవడం ద్వారా తిరిగి ఇతర పేద విద్యార్దులకు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి రవి కుమార్, బీట్ ఆఫీసర్లు లక్ష్మణప్రసాద్, భూక్యా లాలూ, బేస్ క్యాంప్ ఉద్యోగి కొడిపె సతీష్, వనవాసీ జిల్లా కార్యదర్శి కోరం సూర్యనారాయణ, నిలయకమిటీ ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

# మావోయిస్టుల డంప్ స్వాధీనం



**చర్ల, జనవరి 06: (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లాలోని నవీన్ క్యాంప్ గోగుండ ప్రాంతంలో నక్సలైట్లు పడవేసిన భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి పేలుడు పదార్థాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. సీనియర్ అధికారుల ఆదేశాల మేరకు సుక్మా జిల్లాలో నక్సలైట్ల నిర్మూలన ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో నవీన్ క్యాంప్ గోగుండ నుండి సుక్మా జిల్లా పోలీసు దళం బృందం నక్సలైట్ వ్యతిరేక ప్రచారం కోసం గోగుండ గ్రామం చుట్టూ ఉన్న అటవీ కొండలకు బయలుదేరింది. ఈ సెర్చ్ ఆపరేషన్ సందర్భంగా సోమవారం భద్రతా దళాలకు భారీ నష్టం కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు దాచిపెట్టిన భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, పేలుడు పదార్థాలు, రోజువారీ ఉపయోగించే వస్తువులు ఇతర నక్సలైట్ పదార్థాలను గోగుండ గ్రామ అటవీ కొండలలో స్వాధీనం చేసుకున్నారు. ఈ విధంగా భద్రతా దళాలు మావోయిస్టుల ప్రణాళికలను భగ్నం చేశాయి. అనంతరం ఆపరేషన్ నిర్వహించిన అన్ని పార్టీలు సురక్షితంగా శిబిరానికి తిరిగి వచ్చాయి.

**స్వాధీనం చేసుకున్న డంప్ వివరాలు:** ఒక దేశీయంగా తయారు చేసిన పిస్టల్, .315 రైఫిల్ యొక్క 06 లైవ్ రౌండ్లు, ఛార్జర్‌లో లోడ్ చేయబడిన .303 రైఫిల్ యొక్క 05 లైవ్ రౌండ్లు , 12 బోర్ (ప్లాస్టిక్) యొక్క 02 లైవ్ రౌండ్లు ఐదు .ఒక టెలిస్కోప్ (డే-విజన్ ఎస్ ఎస్ ఆర్ ) , గన్ పౌడర్ (నలుపు-తెలుపు) సుమారు ఎనిమిది కిలోలు, .జెలటిన్ రాడ్‌లు 10, ఎలక్ట్రానిక్ డిటోనేటర్లు మూడు , నకిలీ యూనిఫాంలు నాలుగు , కార్డెక్స్ వైర్ సుమారు 20 మీటర్లు, ఎలక్ట్రిక్ వైర్ 02 బండిల్స్ ,సెట్ ఛార్జర్ ఐదు , మోటరోలా వాకీ-టాకీ బ్యాటరీ ఒకటి , వైర్‌లెస్ యాంటెన్నా ఒకటి , మల్టీమీటర్ ఒకటి , కాలిక్యులేటర్ ఒకటి ,స్విచ్లు 13, రైఫిల్ స్లింగ్ ఒకటి , బ్యాక్ ప్యాక్ 20. పౌచ్, నక్సల్ సాహిత్యం , స్టీల్ టిఫిన్ ఒకటి , డ్రమ్ లు రెండు , దాదాపు 30 మీటర్ల పొడవున్న నల్లటి వస్త్రం, భారీ పరిమాణంలో ఇతర రోజువారీ ఉపయోగకరమైన పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.

## 180 కిలోల బెల్లం, 50 కేజీల పటిక పట్టివేత

- మహిళపై కేసు నమోదు



**టేకులపల్లి,జనవరి06,ప్రజాజ్యోతి:** మండలంలోని లచ్చతండ గ్రామానికి చెందిన జరుపుల సరోజన అనే మహిళ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 180 కేజీల బెల్లం,50 కేజీల పటిక,02 లీటర్ల నాటుసారా కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం పట్టుకున్న ఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకున్నది. కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఎస్సై గౌతమ్ తెలిపిన వివరాల ప్రకారం జరుపుల సరోజ నాటు సారా అమ్ముతున్నట్లు సమాచారం మేరకు లచ్చ తండా నిందితురాలు ఇంట్లో తనిఖీలు చేయగా నాటుసార తయారీకి ఉపయోగించే బెల్లం, పటిక, రెండు లీటర్ల నాటుసారా ఉన్నట్లు గుర్తించి వాటిని స్వాధీనం చేసుకొని, జరుపుల సరోజపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గౌతమ్ తెలిపారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం సిబ్బంది హబీబ్ పాషా, గురవయ్య,సుమంత్,రమేష్ పార్థసారథి,తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన పూణేం రాంబాబు



**ఆళ్ళపల్లి. జనవరి 6. ప్రజాజ్యోతి:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) బలోపేతమే లక్ష్యంగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఆళ్ళపల్లి మండలం లక్ష్మి పురం గ్రామం చెందిన పూణేం రాంబాబు మంగళవారం తిరిగి సొంత గూటికి (బీజేపీ) చేరారు. పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ళపల్లి మండలం అధ్యక్షులు తాటికొండ. శ్రీనివాసచారి.పూణేం రాంబాబుకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.మోదీ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితుడినై తిరిగి పార్టీలోకి వస్తున్నట్లు రాంబాబు పేర్కొన్నారు.రాంబాబు చేరికతో స్థానిక కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఆయన కృషి చేస్తారని తోటి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. నూతనంగా వస్తున్న నాయకులకు రాబోయే నాయకులకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మండల అధ్యక్షుడు శ్రీనివాస చారి తెలిపారు.

## పత్తి విత్తనాల లారీ బోల్తా

- డ్రైవర్, క్లీనర్ సేఫ్

**టేకులపల్లి,జనవరి06,ప్రజాజ్యోతి:** అతి వేగంతో అదుపు తప్పి లారీ బోల్తా పడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. కొత్తగూడెం వైపు నుంచి టేకులపల్లి మీదుగా హర్యానాకు పత్తి విత్తనాల ఓవర్ లోడుతో బయలుదేరిన లారీ మంగళవారం తెల్లవారు జామున ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పాఠశాల వైపు దూసుకుపోయి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్, క్లీనర్లు సురక్షితంగా బయట పడ్డారు. లారీలోని విత్తనాల బస్తాలు నేల మీద పడ్డాయి. సమాచారం తెలుసుకున్న యజమాని వేరే లారీ తీసుకొచ్చి బస్తాల లోడు తీసుకెళ్ళారు.భారీ క్రేన్ సాయంతో లారీని తరలించారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజా బాట




**టేకులపల్లి,జనవరి06,ప్రజాజ్యోతి:** ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యల పరిష్కారా నికి నిర్వహించే ప్రజా బాట కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ ఇంజినీరింగ్ ఆపరేషన్ కొత్తగూడెం రంగస్వామి పేర్కొన్నారు . మండలంలోని బేతంపూడి గ్రామంలో మంగళవారం ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 1912 టోల్ ఫ్రీ నంబర్కు సంప్రదించవచ్చన్నారు.ఓల్టేజ్ సమస్యలు,లూస్ వైర్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం,బిల్లులు ఎక్కువ,తక్కువగా రావడం, ట్రాన్స్ఫార్మర్లలో లోపాలు, కరెంట్ వైర్లపై ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం, ఇండ్లపైనుంచి వెళ్తున్న 11 కేవీ లైన్లు,రహదారికి అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంభాల సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకుని పరిష్కరిం చేందుకు ప్రజా బాట వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీరింగ్ టెక్నికల్ సేఫ్టీ ఆఫీసర్ కృష్ణ,అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీరింగ్ లక్ష్మీదేవిపల్లి రఘురామయ్య, టేకులపల్లి అసిస్టెంట్ ఇంజినీర్ హాట్కర్ దేవా,సబ్ ఇంజినీర్ ప్రసాద్ పాలొన్నారు.

## షీ టీమ్స్ పై విద్యార్థులకు అవగాహన



**టేకులపల్లి,జనవరి06,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీమ్స్ పై మంగళవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా షీ టీమ్స్ ఎస్ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ బాలికల భద్రతే షీటీమ్స్ లక్ష్యమన్నారు. పాఠశాలలో కానీ,బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని, మంచి ఆలోచనతో చదువు కోవాలని సూచించారు. తల్లిదండ్రులు,ఉపాధ్యా యులు,పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు.క్రమశిక్షణ తో ఉండేలా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు ఏఎస్ఐ నాగయ్య,కానిస్టేబుల్ రాంబాబు,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,పాఠశాల హెచ్ఎం మంగీలాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బసవతారక కాలనీ సర్పంచ్ జరుపుల కాషామ్మకు ఘన సత్కారం

- బంజారా సర్పంచులు గ్రామాలకు ఆదర్శంగా నిలవాలి నునవత్ కేసులాల్ నాయక్.



**పాల్వంచ(టౌన్), జనవరి 06 (ప్రజా జ్యోతి ):** మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లకు బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు నునవత్ కేసులాల్ నాయక్ పాల్గొని బసవతారక కాలనీ సర్పంచ్ జరుపుల కాషామ్మను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నునవత్ కేసులాల్ నాయక్ మాట్లాడుతూ, తన స్నేహితుడు జరుపుల వెంకటేశ్వర్లు భార్య జరుపుల కాషామ్మ రెండోసారి సర్పంచ్‌గా ఎన్నిక కావడం గర్వకారణమని అన్నారు. అలాగే బంజారా సర్పంచులు అందరూ తమ గ్రామ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్ది, బంజారా ప్రజానీకానికి మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు.

## అంజన్నకు అభిషేకం... రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, జనవరి 6,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ఆవరణలో ఉన్న దాసాంజనేయస్వామికి మంగళవారాన్ని పురస్కరించుకొని తమలపాకులతో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అదే విధంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి నిత్యకల్యాణం భక్తుల నడుమ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, వేదాశీర్వచనం వంటి ప్రధాన క్రతువులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# భద్రాచలంలో త్వరలో గిరి మాల్ ప్రారంభం

- గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ – ఐటీడీఏ పీవో బి. రాహుల్



భద్రాచలం, జనవరి 6: అత్యాధునిక సౌకర్యాలతో, వినియోగదారులను ఆకట్టుకునే విధంగా గిరిజనులకు ప్రకృతి ప్రసాదించిన అటవీ ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన వస్తువులు సహా ప్రజలందరికీ అవసరమైన అన్ని రకాల సరుకులు ఒకేచోట లభించేలా ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మాల్ ను త్వరలో ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తెలిపారు. మంగళవారం తన ఛాంబర్‌లో డీఆర్‌డీఏ, ఐటీడీఏ అధికారులు, ఐటీసీ ప్రతినిధులతో కలిసి భద్రాచలం పట్టణంలో గిరి మాల్ ఏర్పాటు అంశంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహిస్తున్న షాపింగ్ మాల్ పనితీరును గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆదివాసీ గిరిజన గ్రామాలలో అడవుల్లో లభించే కుంకుడుకాయలు, కరక్కాయలు, చింతచిగురు, ఇప్పపువ్వులు తదితర అటవీ ఫలాలతో పాటు ప్రజలందరికీ అవసరమైన నిత్యావసర వస్తువులను కూడా సరసమైన ధరలకు గిరి మాల్ ద్వారా విక్రయించనున్నట్లు తెలిపారు.భద్రాచలం పట్టణంలో ఉన్న జీసీసీ గిరిజన బజార్‌ను వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా ఉండేలా సరికొత్త డిజైన్‌తో అభివృద్ధి చేసి పనులు ప్రారంభించాలని ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్‌కు ఆదేశాలు జారీ చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతుల వివరాలు, వారు పండించే పంటలు, సరఫరా చేసే ఉత్పత్తుల సమాచారం సేకరించాలని వ్యవసాయాధికారి ఉదయ్‌కుమార్‌కు సూచించారు.గిరి మాల్‌లో ఏ వస్తువులు ఎక్కడ ఏర్పాటు చేయాలి, వాటికి అవసరమైన ర్యాకులు, ఫర్నిచర్, గోదాం (స్టోర్ రూమ్) ఏర్పాట్లపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మార్చి నెలాఖరుకు పనులు పూర్తిచేసి, శ్రీరామనవమి నాటికి గిరి మాల్‌ను ప్రారంభించేలా అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా తమ పనులను నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీఎంజీసీసీ సమ్మయ్య, ఐటీసీ డీఎం చంగల్ రావు, డీఈ హరీష్, టీఏ శ్రీనివాస్, జేడీఎం హరికృష్ణ, డీఆర్‌డీఏ సిబ్బంది, ఎంఎస్ఎంఈ గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధారణతోనే ప్రాణ రక్షణ

- రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మపేటలో హెల్మెట్ అవగాహన ర్యాలీ





**దమ్మపేట,జనవరి.06, (ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా దమ్మపేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం దమ్మపేట గ్రామంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ దమ్మపేట సెంటర్ నుంచి మందలపల్లి సెంటర్ వరకు కొనసాగింది.ఈ సందర్భంగా అశ్వరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం ఎలా తగ్గించవచ్చో వివరించారు. దమ్మపేట ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను నిర్లక్ష్యం చేయకుండా రోజువారీ అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ హెల్మెట్ అవగాహన ర్యాలీలో అశ్వరావుపేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, దమ్మపేట ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, బాలస్వామి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తో పాటు దమ్మపేట గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహనను చాటారు.

## నాగేంద్ర స్వామి గుడి పక్కన వైన్స్ షాప్ తొలగించాలి

- దమ్మపేటలో బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా





**దమ్మపేట, జనవరి.06, (ప్రజాజ్యోతి):** దమ్మపేట మండలంలోని జీడి గింజల సెంటర్ వద్ద ఉన్న అతి పవిత్రమైన నాగేంద్ర స్వామి గుడి సమీపంలో ఏర్పాటు చేసిన వైన్స్ (మద్యం) షాప్‌ను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ దమ్మపేట బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మెయిన్ రోడ్డుపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ నియోజకవర్గ నాయకులు తంబళ్ల రవి మాట్లాడుతూ, దేవాలయం పక్కనే మద్యం షాప్ ఏర్పాటు చేయడం వల్ల ఆలయ పవిత్రత దెబ్బతింటోందని, హిందూ భక్తుల మనోభావాలు తీవ్రంగా గాయపడుతున్నాయని తెలిపారు. గుడి పరిసరాల్లో మద్యం విక్రయాలు జరగడం హిందూ ధర్మానికి అవమానకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మద్యం షాప్‌ను తొలగించాలని గతంలో ఎక్సైజ్ శాఖ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా స్పందన లేకపోవడంతోనే రోడ్డు ఎక్కి నిరసనకు దిగాల్సి వచ్చిందని చెప్పారు. ఇప్పటికైనా ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి గుడి సమీపంలోని మద్యం షాప్‌ను అక్కడి నుంచి తొలగించి గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం షాపు తొలగించకపోతే హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీజేపీ పార్టీ తరపున హెచ్చరించారు. అనంతరం నాగేంద్ర స్వామి దేవాలయానికి,స్థానిక సర్పంచ్ పగడాల రమాదేవికి వినతి పత్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గొట్టి పూళ్ల శ్రీనివాసరావు, కొలీకపోగు ముసలయ్య, గూడా ముత్యాలరావు, దారా సతీష్, సోయం వెంకట్, నాగరాజు, మహిళా నాయకులు కారం రత్నకుమారి, ఆళ్ళ సుజాత, బెల్లం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఏఎస్పీని కలిసిన దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్

**భద్రాచలం, జనవరి 6,ప్రజాజ్యోతి :** భద్రాచలంలో గత కొంతకాలంగా అసాంఘిక శక్తుల కార్యకలాపాలు పెరుగుతూ దాడులు, హత్యల వరకు వెళ్లుతున్న నేపథ్యంలో పోలీసులు అత్యంత కఠినంగా వ్యవహరించాలని దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు పూజల లక్ష్మి కోరారు.మంగళవారం దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల రాజుపేట, జగదీష్ కాలనీ, ఏఎంసీ కాలనీలలో అకస్మాత్తుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలు ప్రజల్లో భద్రతా భావనను పెంచాయని అన్నారు. ఇలాంటి తనిఖీలను పట్టణంలోని శివారు కాలనీలన్నింటిలోనూ కొనసాగించాలని కోరారు.భద్రాచలం శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. పట్టణంలో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహించబడటంతో మద్యం యువతకు సులభంగా అందుబాటులోకి వస్తోందని, దాని వల్ల మద్యం మత్తులో యువకులు చనికావేశంలో అనేక నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమ మద్యంతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాలు యువతకు అందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. అదేవిధంగా యువకుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించి, మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై చైతన్యం కల్పించాలని సూచించారు.ఇటీవల కాలంలో మహిళలు, యువతులు సాయంత్రం వేళల్లో బయటకు రావాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, దీనికి ప్రధాన కారణం మత్తు పదార్థాలేనని ఆమె పేర్కొన్నారు. దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువతీ యువకుల కోసం సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ సానుకూల దిశగా చైతన్యవంతులను చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశ ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు, భద్రాచలం మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ బెంచ్ ప్రెస్ పోటీలకు భద్రాద్రి జిల్లా జట్టు ఎంపిక

- హర్యానా ఫరిదాబాద్‌లో ఈ నెల 7 నుంచి పోటీలు



**భద్రాచలం, జనవరి 6,ప్రజాజ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన బెంచ్ ప్రెస్ క్రీడాకారులు ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన పోటీలలో ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించడంతో జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపికయ్యారని జిల్లా జనరల్ సెక్రటరీ జి.వి. రామిరెడ్డి తెలిపారు.డిసెంబర్ 13, 14 తేదీలలో ఖమ్మంలో నిర్వహించిన బెంచ్ ప్రెస్ పోటీలలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులు ఈ నెల 7 నుంచి 11 వరకు హర్యానా రాష్ట్రంలోని ఫరిదాబాద్‌లో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.ఈ జాతీయ పోటీలకు భద్రాద్రి జిల్లా నుంచి వి. మల్లేష్, డి.వి. శంకర్ రావు, రంగారావు, భవానీశంకర్, రవీందర్ రెడ్డి, ఎస్. నాగరాజు, హర్షద్, పాండురాజు, సి.హెచ్. నాగరాజు, బి. శేషు తదితర క్రీడాకారులు ఎంపికయ్యారు.ఈ క్రీడాకారులు గతంలో కూడా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని విశేష ప్రతిభ కనబర్చి పతకాలు సాధించినట్లు రామిరెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో కూడా జిల్లా ప్రతిష్టను మరింత పెంచుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపికైన క్రీడాకారులను పట్టణ ప్రముఖులు, రాజకీయ నాయకులు, వివిధ క్రీడా సంఘాల నాయకులు తదితరులు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా జడ్జికి దమ్మపేట బార్ అసోసియేషన్ శుభాకాంక్షలు



**దమ్మపేట, జనవరి 06, (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని దమ్మపేట లాయర్ బార్ అసోసియేషన్ తరపున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్జి గౌరవ శ్రీ పి. వసంత్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి న్యాయవాదులు కాలం సంధ్యారాణి, టి. అరుణ కుమారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గౌరవ జిల్లా జడ్జి శ్రీ పి. వసంత్ మాట్లాడుతూ, న్యాయవాదులు సమాజంలో న్యాయపరమైన సేవలకు కీలక పాత్ర వహిస్తున్నారని, సమగ్ర న్యాయ సేవల కోసం వారితో కలిసి పనిచేయడం ముఖ్యమని అన్నారు. అలాగే, న్యాయవాదులు,లాయర్ బార్ సభ్యులకు కొత్త సంవత్సరంలో శ్రేయస్సు, అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

## రహదారి భద్రత..మనందరి బాధ్యత

- రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం.... ప్రమాదాలను నివారిద్దాం
- చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది... పి నాగరాజు సర్కిల్ ఇన్స్పెక్టర్ అశ్వారావుపేట



**అశ్వారావుపేట, జనవరి 06, ప్రజాజ్యోతి :** రహదారులలో ప్రయాణించేటప్పుడు మనం చూపించే చిన్న నిర్లక్ష్యం అతిపెద్ద ప్రమాదానికి దారితీస్తుందని రహదారులపై భద్రతగా ప్రయాణించడం మనందరి బాధ్యతని అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ పింగళి నాగరాజు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో ప్రధాన వీధులలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు అవసరమైన జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా నడపడం వలన మనతోపాటు ఎదుటి వారికి కూడా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్మెట్ ధరించడం వలన ప్రాణ రక్షణ ఉంటుందని ప్రాణాలు కోల్పోయే అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు టి. యాయాతి రాజు, అఖిల పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

- సర్పంచ్ కుంజా వినోద్



**ములకలపల్లి, జనవరి 06, ప్రజాజ్యోతి :** మండలంలోని జగన్నాథపురం పంచాయితీలో తాగునీటి సమస్యను నివారించే దిశగా చర్యలు చేపట్టారు. శనివారం స్థానిక సర్పంచ్ కుంజా వినోద్ రెండు బోరు బావుల పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ మాట్లాడుతూ, గ్రామంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. పంచాయితీ పరిధిలోని నల్లివారిగూడెం మరియు సొసైటీ బొడ్రాయి ప్రాంతాల్లో రెండు నూతన బోరు బావులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు గ్రామ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ఈ బోర్లు వేయిస్తున్నామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, సెక్రటరీ ఇబ్రహీం, కాంగ్రెస్ నాయకులు అడపా నాగేశ్వరావు, కొప్పుల రాంబాబు, కాటారపు వెంకట్రావు, సున్నం నాగేష్, సోయం బోడప్ప, రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా కొత్తగూడెం బస్సు షెల్టర్

- ఎంట్రెన్స్ స్పీడ్ బ్రేకర్ గుంట వల్ల అనేక ప్రమాదాలు
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు



**కొత్తగూడెం, జనవరి 6(ప్రజాజ్యోతి):** కొత్తగూడెం బస్టాండ్ లోని బస్సు షెల్టర్ అద్వానంగా ఉంది. అధికారులు మారుతున్నారు కానీ ప్రయాణికుల సమస్యలు అలాగే ఉండిపోయాయి, బస్సు షెల్టర్ దగ్గర బస్సు దిగినా వృద్ధులు కిందపడి గాయాలు పాలైన సంఘటనలు ఇటీవల కాలంలో చాలాసార్లు జరిగాయి. అయినా ఆర్టీసీ అధికారులు మా కొలువులు మాకు ఉన్నాయి,బస్టాండ్ ఎటు పోతే మాకు ఏంటని ధీమా లో ఉన్నట్టుగా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు బస్సు షెల్టర్, ఎంట్రెన్స్ లో ఉన్న స్పీడ్ బ్రేకర్ వల్ల కూడా చాలా ప్రమాదం జరిగాయి వాటిని కూడా మరమ్మతులు చేయాలని ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# బంజారా సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ఘన సన్మానం

- బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సాతి భవాని జాతర పోస్టర్ ఆవిష్కరణ





**కొత్తగూడెం, జనవరి 6 (ప్రజాజ్యోతి)** :కొత్తగూడెం క్లబ్ నందు జిల్లా వ్యాప్తంగా ఉన్న నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు బంజారా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చైర్మన్ డాక్టర్ శంకర్ నాయక్. వైస్ చైర్మన్ వీరు నాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం డిఎం హెచ్ఓ తుకారాం రాథోడ్, ఏజెన్సీ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు భానోత్ లాల్ సింగ్ నాయక్ ఎన్నారై తేజావత్ జానకిరామ్ నాయక్ ,సేవాలాల్ సేన ఉద్యోగ రాష్ట్ర అధ్యక్షులు బాబూలా నాయక్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల కృష్ణ చౌహాన్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు , తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం చేశారు, జ్యోతి ప్రజ్వలన గణేష్ మహారాజ్ , రాములు నాయక్, మంజుల బట్టు రుక్మిణి ఘంషీభాయి నాగేశ్వరావు ,జానకి ఆమని జ్యోతి కార్యక్రమం నిర్వహించారు.

**సాతి భవాని జాతర పోస్టర్ ఆవిష్కరణ**

జరగబోయే తుల్జా భవాని జాతర ప్రచారం కోసం పదివేల పోస్టర్లు వితరణ చేసిన యామిని హాస్పిటల్ వైద్యులు నరసింహ జీవన్ కుమార్, యామిని దంపతులు పోస్టర్ వితరణ చేసినట్లు సభాధ్యక్షులు రమేష్ రాథోడ్ పేర్కొన్నారు, ఈ సందర్భంగా విచ్చేసిన సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు వ్యవస్థాపక అధ్యక్షులు సంజీవ నాయక్ మాట్లాడుతూ.. ఈ జిల్లాలో ఉన్న సర్పంచ్, ఉప సర్పంచ్లకు సన్మానం చేయడం,మూడు వేల ఒక వందలు తండా,గుడాలను అయిదు వందల జనాభా జనాభా కలిగిన గ్రామ పంచాయతీ లగా సాధించుకున్న సందర్భం కంటే ఈ భద్రాద్రి జిల్లా కు చెందిన అన్ని మండలాల సర్పంచులు ఉప సర్పంచులకు, సత్కారం చేయడం కార్యక్రమంలో నేను పాల్గొనడం నా అదృష్టమని సేవాలాల్ సేన వ్యస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ పేర్కొన్నారు.ఈ సందర్భంగాడాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ.. మాపై కక్షపూరితంగా వ్యవహరించిన, మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సహించబోమని అని హెచ్చరించారు. త్వరలో ఇల్లందు క్రాస్ రోడ్ లో భారీ ఎత్తున సాతి భవాని జాతర నిర్వహిస్తున్నట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ, ములకలపల్లి, గుండాల, సుజాతనగర్, జూలూరుపాడు, చండ్రుగొండ, అశ్వరావుపేట, చుంచుపల్లి, అన్నపురెడ్డిపల్లి, ఇల్లందు, టేకులపల్లి, లక్ష్మీదేవిపల్లి, బూర్గంపాడు, మండలాల నుండి సుమారుగా 90 మంది సర్పంచులు మరియు ఉపసర్పంచ్లు వార్డ్ మెంబర్లు దంపతులుగా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన మహోత్సవంలో పాల్గొన్నట్లు వైస్ చైర్మన్ బానోత్ వీరు నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లాల్ సింగ్ నాయక్, కాన్సిరాం, కేశవ్, బానోత్ రవి, నునవత్ రవి,గగులోత్ భద్రు నాయక్, , ఇస్లావత్ రాందాస్, మోహన్ రాథోడ్, నునావత్ కేసులాల్, బానోత్ రవికుమార్,బంజారా భవన్ బాలు నాయక్, చందు నాయక్, గిరిబాబు,మోహన్, కాన్సిరామ్. రమేష్, హన్మంతు, జయరాం, రాందాస్, మాలోత్ శివ, వినోద్, భరత్, గుగులోత్ చందర్, గోబిరియా, మాలోత్ రామనాథమ్, కుమార్, పరమేష్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

- 100 సంవత్సరాలుగా ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నాం
- కమ్యూనిస్టు పార్టీకి ప్రజలే బలం.. బలగం :సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- ప్రచార జాతకు ఘన స్వాగతం పలికిన సిపిఐ శ్రేణులు



**ములకలపల్లి, జనవరి 06, ప్రజాజ్యోతి :** ప్రజా సమస్యలపై 100 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని, ప్రజా హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న పార్టీ ఒక్క సిపిఐ పార్టీ మాత్రమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు సోమవారం సిపిఐ ప్రచార జాతలో భాగంగా మండల పరిధిలోని మాదారం నుండి ములకలపల్లి ప్రధాన సెంటర్ వరకు సుమారు 100 బైకులతో భారీ ర్యాలీతో ప్రచార జాత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నారాటి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజలతోనే మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకు ఉద్యమించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఎన్నో పార్టీలు పుట్టాయని అలాగే కాలగర్భంలో కలిసిపోయాయని కానీ ప్రజాదారంతో వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు ఈ దేశ స్వతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి పోరాటంలో అగ్రభాగంగా నిలిచి అనేక త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ మాత్రమే, కార్మిక విద్యార్థి రైతు మహిళా వ్యవసాయ కార్మిక యువజన అనేక ప్రజా సంఘాల నిర్మించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించారు ఈ దశాబ్ద కాలంలో దేశ సమైక్యత కోసం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఎన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తార్పణంతో ప్రజల కోసం పోరాటాలు నిర్వహించారు. తెలంగాణ సాయుధ రహితంగా పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాల్లో భూస్వాముల దొరల ఆగడాల నుండి విముక్తి కల్పించి భూమిలేని పేదలకు 10 లక్షల ఎకరాలు భూమిని పంచిన మహత్తర చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాల సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో లక్షలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న లక్ష్మి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వర్క అజిత్ ములకలపల్లి సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి నరటి రమేష్ ములకలపల్లి సిపిఐ పార్టీ ఉపసర్పంచ్ పువ్వాల లలితారావు మూక మామిడి ఉప సర్పంచ్ కురసం సీతమ్మ ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అనుముల సాయి మాజీ ఎంపీటీసీ కొర్రి భద్రం మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ జబ్బర్ వార్డ్ మెంబర్లు వాంకుడోత్ వీరు గడ్డం లలిత వెంకటమ్మ నల్లి వీరమ్మ మంగిని దేవుసింగ్ మిరియాల వెంకన్న రాచూరి రవీంద్ర సిపిఐ పార్టీ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్ఫోర్స్మెంట్ అధికారుల మెరుపు దాడులు

- వందల క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కువ స్టాక్ ఉన్నట్లు గుర్తింపు



**ఇల్లందు, జనవరి 6, ప్రజాజ్యోతి:** పేద ప్రజలకు ప్రభుత్వం అందజేసే రేషన్ బియ్యం పక్కదారి పడుతుందని, అందులో భాగంగానే హైదరాబాద్ ఇన్ఫోర్స్మెంట్ ఓఎస్డి అంజయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఇల్లందులోని పలు రేషన్ షాపులపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 3 రేషన్ షాపులలో వందల క్వింటాళ్ల రేషన్ బియ్యం స్టాక్ తక్కువ ఉన్నట్లు గుర్తించారు. రేషన్ షాపు అనుమతి ఒక దగ్గర తీసుకొని మరో దగ్గర రేషన్ షాపు నిర్వహించడం తమ దృష్టికి వచ్చిందని ఇన్ఫోర్స్మెంట్ ఓఎస్డి అంజయ్య తెలిపారు. స్థానికంగా ఉండే సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ లోపం ఉందని, ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఒకే వ్యక్తికి చెందిన సొంత షాపు, ఇంచార్జ్ డీలర్ దుకాణాలలోనే సుమారుగా 160 క్వింటాళ్ల రేషన్ బియ్యం తక్కువ స్టాక్ ఉన్నట్లు గుర్తించామన్నారు. రేషన్ డీలర్లు బియ్యం అవకతవకలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రేషన్ షాపులకు సంబంధించిన వివరాలు, వాటి రిపోర్ట్ లను సివిల్ సప్లై ఆర్ఐకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

